నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 29 నవంబరు 2024 | పేజీలు 8




# భగవద్గీత మనిషి జీవితాన్ని మారుస్తుంది

● మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్:** భగవద్గీత మనిషి జీవితాన్ని మారుస్తుందని రాజ్యసభ మాజీ సభ్యులు, గీతా ప్రచార సంఘం చైర్మన్ టీజీ వెంకటేష్ అన్నారు. గురువారం నగరంలోని టీజీ వెంకటేష్ స్వగృహంలో వచ్చే నెల 11వతేదీన గీతా ప్రచార సంఘం ఆధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా నిర్వహించే శ్రీ భగవద్గీత సహస్ర గళ పారాయణ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ మనిషికి అన్ని విధాల భగవద్గీత శక్తిని ఇస్తుందన్నారు. మనిషి మిగతా 2లో



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

## జ్యోతిరావు పూలే స్ఫూర్తితో

# చంద్రబాబు పాలన

● రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్



జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని, ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వెనుకబడిన తరగతుల వారికి రూ.39వేల కోట్లకు పైగా నిధులు కేటాయించడమే ఇందుకు ఉదాహరణ అని చంద్రబాబు రాకతో బీసీలకు మంచిరోజులు వచ్చాయని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ వెల్లడించారు. జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకుని పద్మావతినగర్ ఆర్చి వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ సంఘ సంస్కర్తల్లో మహాత్మా జ్యోతిరావు పూలే ముందువరుసలో ఉంటారన్నారు. అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. పూణేలో జన్మించిన జ్యోతిరావు అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో మహిళల ఉద్ధరణకు చివరి వరకు రాజీలేని పోరాటం చేసిన మహనీయుడన్నారు. ఆయన స్ఫూర్తితోనే అన్న ఎన్‌టీఆర్ టీడీపీ స్థాపించి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వాములు చేశారన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారిని జగన్ తీవ్రంగా అన్ని రకాలుగా అణగదొక్కారని మంత్రి ఫరూక్ మండిపడ్డారు. ఒకవైపు బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించడమే కాకుండాబీసీ బిడ్డల చదువుకు మిగతా 2లో

## ఈ ఇంఛార్జ్ పాలన

# మాకొద్దు బాబోయ్..




- ఎంపీడీఓ కార్యాలయం నుండి విధులు నిర్వర్తిస్తున్న ఇంఛార్జీ కార్యదర్శి
- జనన ధృవీకరణ పత్రాల కోసం విద్యార్థుల అగచాట్లు
- ఇంఛార్జీ పాలనలో గ్రామములో లోపించిన పారిశుద్ధ్య పనులు
- సకాలంలో వెలగని వీధి దీపాలు..
- సమస్యల పరిష్కారం చూపని ఇంఛార్జీ పంచాయతీ అధికారి ..
- రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలంటున్న ప్రజలు

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయతీలో రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేక ఇన్చార్జి కార్యదర్శి ఉండడం వల్ల మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వివరాలల్లోకి వెళ్తే.. మండల కేంద్రమైన వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయతిలో సుమారు 20 వేలకు పైగా జనాభా,10 వేలకు పైగా ఓటరులు, మూడు సచివాలయాలు ఉన్నాయి. గతంలో ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత ఈ పంచాయతి రాష్ట్రస్థాయిలో ఉత్తమ పంచాయతిగా ఎంపికై అన్నివర్గాల ప్రజల, అధికారుల మన్నలు పొందింది. అయితే అలాంటి ఈ మేజర్ గ్రామ పంచాయతి పరిస్థితి నేడు చెత్తగా, అధ్వాన్నంగా మారిందని పలువురు చర్చించుకుంటున్నారు. పస్తుతం ఈ ఉత్తమ పంచాయతి అన్ని రంగాలలో చెత్త పంచాయతిగా పేరు పొందుతుంది. దీనికి కారణం పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడమే అంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. వెల్దుర్తి పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శి లేనందున ప్రస్తుతం ఉన్న ఇంఛార్జీ కార్యదర్శి కూడా ఎంపీడీఓ కార్యాలయంలో ఉండి.. అక్కడ నుండే విధులు నిర్వహిస్తు ఉండడంతో వివిధ రకాల పంటలపై పంచాయతి చుట్టూ తిరగలేక సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్న ఎంపీడీఓ కార్యాలయం దగ్గరకు పోలేక ప్రజలు మిగతా 2లో

## మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు

# జ్యోతిరావు పూలే

➡ కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష



జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి:** అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి కృచచేసిన మహనీయుడు మహాత్మ జ్యోతి రావుపూలే అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అన్నారు. గురువారం మహాత్మజ్యోతిరావుపూలే 134వ వర్ధంతి సందర్భంగా బిర్లాగేట్‌లోని జ్యోతిరావుపూలే విగ్రహానికి కలెక్టర్ పూలమాలలేసి నివాళులర్పించారు. మిగతా 2లో

## విజిబుల్ పోలీసింగ్‌తోనే

# నేర నివారణ సాధ్యం

- లాంగ్ పెండింగ్ , గ్రేవ్ , సైబర్ నేరాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- నేరస్తుల కదలికల పై ప్రత్యేక నిఘా ఉంచాలి
- సైబర్ నేరాలకు సంబంధించిన అవగాహన కరపత్రాలను ఆవిష్కరణ
- విధుల్లో ప్రతిభ కనబరచిన పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ



సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**కర్నూలు,క్రైం మేజర్ న్యూస్ :** ప్రాపర్టీ కేసులలో,సైబర్ నేరాల కేసులలో బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు.గురువారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు,సిఐలు, ఎస్సైలతో జిల్లా ఎస్పీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. మిగతా 6లో

# కమీషనర్‌ను నిలదీసిన కౌన్సిలర్లు

◆ వార్డు పర్యవేక్షణలో మమ్మల్ని పిలవండి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మాబున్నిసా, శ్యామ్‌సుందర్‌లాల్, మహబూబ్‌వలి

**నంద్యాల అర్బన్ , మేజర్‌న్యూస్ :** పట్టణంలో కమీషనర్ ప్రతి రోజూ వార్డులో తిరుగుతూ ఉంటారని కానీ మాకు సమాచారం తెలపడం లేదని కౌన్సిలర్లు ఎకదాటిగా కమీషనర్ నిరంజన్‌రెడ్డిని నిలదీశారు. నంద్యాల మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని గురువారం మిగతా 2లో

3లో

## ఆన్లైన్ బెట్టింగ్‌కు

# యువకుడు బలి

సూర్య



# ఈ ఇంఛార్జ్ పాలన మాకొద్దు బాబోయ్..

(మొదటి పేజి తరువాయి)

అనేక అవస్థలు పడుతున్నారు. అధికారులను ప్రశించే వారు,అడిగే వారు లేక తమ ఇష్టానుసారంగా ఏదో మొక్కుబడిగా విధులకు హాజరువుతున్నారని, దీనికి అనుగుణంగా కార్యదర్శి కూడా నేను ఇంచార్జ్ కదా నాకెందుకు లే అన్నట్లుగా మొక్కుబడిగా విధులకు హాజరు అవుతున్న.. ఎంపీడీఓ కార్యాలయంలో తన విధులు నిర్వహిస్తూ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడంతో పంచాయతీ పాలన నిన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేక ఇన్చార్జి కార్యదర్శి పట్టించుకోకపోవడం వల్ల జిల్లా ఎంతో పేరు గల ఈ ఉత్తమపంచాయతి పాలన అంతా చిత్ర విచిత్రంగా అస్తవ్యస్తం ఓగా తయారు అయిందని గ్రామ పంచాయతీ చెత్తగా మారుతున్న పట్టించుకోని నాధుడే కరువైయ్యారని పలువురు తీవ్ర విమర్శలు చేయుచున్నారు.

**ఇంఛార్జీ పాలనలో గ్రామములో లోపించిన పారిశుధ్య పనులు :** ఈ ఇంఛార్జీ పాలనలో గ్రామములోని 15 వార్డులలో పారిశుధ్య పనులు లోపించాయి.పట్టణంలోని ప్రధాన రహదారి అనగా తహసిల్దార్ కార్యాలయం నుండి పోలిస్ స్టేషన్ వరకు మరియు రైల్వే స్టేషన్ రోడ్ నుండి రామళ్లకోట బ్రిడ్జ్ వరకు మాత్రమే రోడ్ శుభ్రంగా వుంటుంది. ఇక మిగితా పట్టణంలో ఎక్కడ చూసిన చెత్త చెదారం, రోడ్ల పై దుమ్ము మట్టి ప్లాస్టిక్ కవర్లు, చెత్త పేపర్లు దర్శనం ఇస్తున్నాయి. ఇకకాలువలలో మురికి ఎక్కువ అయి దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి.గతంలో ఎన్నడు లేనంతగా పట్టణంలో పారిశుధ్య పనులు చేయించడంలో ఇంఛార్జీ కార్యదర్శి పూర్తిగా విఫలం అయ్యాడని పట్టణ ప్రజలు విమర్శలు చేస్తున్నారు.

**15వార్డులలో సకాలం లో వెలగని వీధి దీపాలు :** పట్టణంలోని 15 వార్డులలో వీధి దీపాలు ఎప్పుడు వేస్తారో .. ఎప్పుడు ఆఫ్ చేస్తారో అంతుబట్టడం లేదని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. గతంలో వీధి దీపాలను సాయంత్రం 6 గంటలకు వేసి మళ్లి ఉదయం 6 గంటలకు ఆఫ్ చేసే వారని ఇప్పుడు పట్టణంలో కొన్ని వీధులలో నిత్యం వీధి దీపాలు వెలుగు తున్నాయని మరి కొన్ని వీధి దీపాలు వెలగడం లేదని ప్రజలు వాపోతున్నారు. కొన్ని కాలనీలలో వీధి దీపాలు చెడిపోయి రిపేర్ చేయడం లేదని, కొత్తవి వేయడం లేదని ఈ వీధి దీపాల నిర్వహణలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.కేవలం ప్రధాన రహదారులలో తప్ప పట్టణంలో చాల చోట్ల ఈ వీధి దీపాల సమస్య తీవ్రంగా వున్నట్లు విశ్వసనియ సమాచారం.

**జనన ధ్రువీకరణ పత్రాల కోసం విద్యార్థుల అగచాట్లు :** ఇక అత్యంత ముఖ్యమైన విషయం ఏమంటే ప్రజలు, విద్యార్థులు ఎపని కావాలన్న ఏ ధృవీకరణ పత్రం పొందాలన్న చివరకు జనన, మరణ ధృవీకరణపత్రం పొందాలన్న ఏ పని కావాలన్న పంచాయతి చుట్టూ కాళ్ళ చెప్పులు అరిగేల ప్రదిక్షణ చేయాల్సిందే అంటున్న ప్రజలు. ఇంత చిత్ర విచిత్రమైన పాలన గతంలో ఎన్నడు చూడలేదంటూ తమ అసహనాన్ని నిరసనను వ్యక్తం చేయుచున్నారు. ఈ ఉత్తమ పంచాయతిలో ఎలాంటి పని కావాలన్న రోజులు పాటు వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తుందని ఇంత చిత్ర విచిత్రమైన పరిపాలన ఎన్నడు ఎదుర్కోలేదని చివరకు, సద్దులు కట్టుకొని పంచాయతి లో కూర్చున్న లాభం లేదని ఈ ఇంచార్జి కార్యదర్శి ఎప్పుడు విధులకు వస్తాడో ఎప్పుడు పోతాడో పెరుమాళ్లకే ఎరుక అని పట్టణ ప్రజలు వాపోతున్నారు. సమయ పాలన పాటించకపోవడం ఉన్నత అధికారులు పర్యవేక్షణ కొరవడటం వల్లే ఈ ఉత్తమ పంచాయతి అన్ని రంగాల్లో చెత్త పంచాయతిగా చెడ్డ పేరు వస్తుంది పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలో వున్నా ఈ మేజర్ పంచాయతి ఇలా అన్ని రంగాల్లో విఫలం చెందడానికి ప్రధానం అధికారులే ముఖ్యమైన కారణం అని ఈ అధికారులు ఎదో అలా వచ్చి ఇలా పోదాం.. మాకు నేల జీతం వస్తుంది ఏమైనా జరగని మకేందుకని నిర్లక్ష్యంతో విధులు నిర్వర్తిస్తుండం వల్లే ఈపంచాయతి ఇలా చెత్త పంచాయతిగా మారుతుందని ప్రజలు విమర్శలు చేయుచున్నారు. ఇకనైన జిల్లా కల్లెక్టర్, సంబంధిత ఉన్నత అధికారులు గతంలో మాదిరిగా నిత్యం ప్రజలకు అందుబాటులో వుండే కార్యదర్శి లాగా.. ప్రభుత్వానికి ప్రజలకు సంధాన కర్తగా వుండి ప్రజలకు సేవ చేయాలనే ధృక్పదాన్ని కలిగిన అధికారిని పంచాయతి కార్యదర్శిగా నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో చంద్రబాబు పాలన

(మొదటి పేజి తరువాయి)



జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎన్ఎండి ఫిరోజ్



జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వైసీపీ నాయకులు నివాళులర్పిస్తున్న దృశ్యం

విఘాతంకలిగేలా నిర్ణయాలు తీసుకున్నారన్నారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం ఎంజేపీ స్కూళ్ళ నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. జగన్‌కు ప్రభుత్వ కార్యాలయాలకు రంగులు వేయడంపై ఉన్న శ్రద్ధ భవనాల నిర్మాణాలు పూర్తి చేయడంపై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి ఫరూక్ తెలిపారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పద్మావతినగర్ ఆర్చి వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడంతో బీసీలకు మంచిరోజులు ప్రారంభమయ్యాయన్నారు. అధికారంలోకి వచ్చిన 5నెలల కాలంలోనే బీసీల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు. ఏపీ చరిత్రలోనే ఎన్నడు లేని విధంగా ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.39వేల కోట్లను సీఎం చంద్రబాబు కేటాయించారన్నారు. గత ప్రభుత్వం బీసీ బిడ్డలకు బకాయి పడిన డైట్, కాస్మోటిక్ బిల్లులు చెల్లించామన్నారు. నూతనంగా ఎంజేపీ స్కూళ్ళ నిర్మాణాలకు సీఎం చంద్రబాబు నిధులు కూడా మంజూరు చేశారన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, త్రిలింగేశ్వరరెడ్డి, మున్నా, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

**పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.. ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా:** భారత దేశంలో అంటరానితనం, కులవివక్షత నిర్మూలనకు, మహిళల ఉద్ధరణకు కృషి చేసిన గొప్ప సామాజిక వేత్త మహాత్మా జ్యోతిరావుపూలే జీవితాన్ని అందరూ ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పిలుపునిచ్చారు. గురువారం జ్యోతిరావు పూలే 134వర్ధంతిని పురస్కరించుకుని పద్మావతినగర్ ఆర్చివద్ద ఏర్పాటు చేసిన విగ్రహానికి ఇసాక్‌బాషా, చైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, కల్లూరు రామలింగారెడ్డి, కౌన్సిలర్లు పురందర్‌కుమార్, కలాంబాషా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక వేత్త, ఉద్యమ కారుడు, సంఘసేవకుడైన మహాత్మా జ్యోతిరావు పూలే తన జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని భారతదేశంలో అంటరానితనం రూపుమాపేందుకు అనేక కృషి చేశారన్నారు.

# రాష్ట్రాల్లో బీసీ కులగణన కల్పించి రిజర్వేషన్లు కల్పించాలి

**- బీసీ సంఘం నాయకులు**

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్:**

భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీసీ కులగణన కల్పించి రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘం నాయకులు నీలకంఠప్ప, ఎం.డి. బసవరాజు స్వామి, సాకరే మల్లేశ్వరరావులు పేర్కొన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు 133వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత దేశచరిత్రలోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ దళిత కులాలను ఆదర్శంగా తీసుకొని బీసీల అభివృద్ధి కొరకుపాటుపడిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. బీసీలను లోక్‌సభ, అసెంబ్లీలో రిజర్వేషన్లు కలిపిస్తామని మాటల వరకే పరిమితం చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం బీసీలకు సీట్లు కేటాయించాలని, బీసీలకు ప్రభుత్వసంస్థల్లో కూడ రిజర్వేషన్ కల్పించాలని, ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రసాలే గోవిందరావు, సాయినాథ్, కోళ్ల ఆంజనేయులు, మురళీధర్ గౌడ్, విరుపాక్షి, మంజునాథ్, కుమారస్వామి, రాముడు, గురుదేవ్, రత్నయ్య, జమీర్, దాదాబాష, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించి, 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించి స్త్రీ విద్యను ప్రోత్సహించారన్నారు. జ్యోతిరావుపూలేను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాలను అనుసరించి ఉన్నత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలలో బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, బీసీ సంఘం అధ్యక్షుడు నక్కలమిట్ట శ్రీనివాసులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భగవద్గీత మనిషి జీవితాన్ని మారుస్తుంది

(మొదటి పేజి తరువాయి)

ఎలా జీవించాలో, ఎలా జీవించకూడదో భగవద్గీత చెబుతుందన్నారు. ప్రతి హిందువు భగవద్గీతను చదివే అలవాటు అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ వెంకటేష్ మనువడు సునోజ్, గీతా ప్రచార సంఘం అధ్యక్షుడు డివి.రమన, కమిటీ సభ్యులు అభిజిత్, జగన్నాథ గుప్తా, మల్లికార్జున, సింహాద్రి రమేష్, నాగోజీ, మహాబలేష్ పాల్గొన్నారు.

# కమీషనర్‌ను నిలదీసిన కౌన్సిలర్లు

(మొదటి పేజి తరువాయి)

చైర్‌పర్సన్ మాబున్నీసా అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి నిర్వహించారు. అజెండాలోని 23 అంశాలపై చర్చించారు. దానిలో రోడ్డు వెడల్పు ప్రతిపాదనను వాయిదా వేశారు. మిగతా వాటికి ఆమోదం తెలిపారు. అలాగే టేబుల్ అజెండా అంశాలపై చర్చించారు. కమీషనర్ ప్రతి రోజూ వార్డులో తిరుగుతూ ఉంటారని, మాకు సమాచారం ఇస్తే మేము కూడా ఆయన వెంట తిరిగి వార్డు సమస్యలు తెలుపుకుంటామని పలువురు కౌన్సిలర్లు సభా దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై చైర్‌పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ తప్పకుండా కౌన్సిలర్లకు తెలపాలని కమీషనర్‌కు సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం క్రింద మొదలు పెట్టని పనులను రద్దు చేసి 25 శాతం పనులను నిలిపి వేయాలని, అలాగే పూర్తైన పనులకు జనరల్ ఫండ్ కేటాయించి కాంట్రాక్టు వారికి డబ్బులు డ్రా చేయాలని చైర్‌పర్సన్ మాబున్నిసా కోరారు. జనరల్ ఫండ్ నిధులు గడప గడపకు పనులకు బిల్లులు చెల్లించడం తగదని టీడీపీ కౌన్సిలర్ మహబూబ్ వలి అభ్యంతరం తెలుపగా, పలువురు కౌన్సిలర్లు నిధులు విడుదల చేయాలని చెప్పడంతో చైర్‌పర్సన్ ఆ అంశాన్ని ఆమోదించారు. మహబూబ్ వలి మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగంలో 200 షాట్ ఫాల్ ఉన్నాయని తెలిపారు. వాటి నిర్మాణం జరుగుతున్నా ఎందుకు ఆపలేక పోతున్నారని ప్రశ్నించారు. ఏసీపీ మూర్తి మాట్లాడుతూ షాట్‌ఫాల్‌లో ఉన్న ఇంటి నిర్మాణం చేపట్టుకోవచ్చునని సంచలన ప్రకటన చేశారు. కౌన్సిలర్ శ్యామ్‌సుందర్‌లాల్ మాట్లా డుతూ గత వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గడప గడపకు చేపట్టి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదని అన్నారు. టీడీపీ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా కాంట్రాక్టర్లను ప్రోత్సహించాలని బిల్లులు చెల్లించాలని నిర్ణయం తీసుకుందని అన్నారు. నంద్యాల కౌన్సిల్ హర్షం వ్యక్తం చేయాలని కోరారు. అనంతరం గతంలో అమృత్ పథకం కింద కుళాయి కనెక్షన్లు ఫ్రీ అని చెప్పారని, ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు కౌన్సిలర్లు సభ దృష్టికి తేగా, కమీషనర్ వివరణ ఇస్తూ విడతల వారీగా కొళాయి డబ్బులు కట్టాల్సిందే అని సూచించారు. పట్టణంలో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని శానిటేషన్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో బుగ్గ వంక వంతెన నిర్మాణానికి అంచనాలు



వంతెనను పరిశీలిస్తున్న ఏఈ

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రి నుండి జ్ఞానాపురం వెళ్లే రహదారిలో బుగ్గ వంక పైన ఉన్న వంతెన దెబ్బ తినడంతో ఆ వంతెనను మండల పంచాయితీరాజ్ ఏఈ గురువారం పరిశీలించారు. వంతెన ఎప్పుడు కూలిపోతుందని ఆ రహదారిలో రాకపోకలు సాగించేవారు ఆందోళన చెందుతున్నారన్న విషయాన్ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి టిడిపి నాయకులు నంద్యాల పార్లమెం ట్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి ప్రజలకు ఇబ్బం ది లేకుండా నూతన వంతెన నిర్మాణానికి ఎస్టిమేటు వేయాలని పంచాయతీరాజ్ చాగల మర్రి మండల అధికారి కొండారెడ్డిని ఆదేశించారు.దీంతో వెంటనే దెబ్బతిన్న కాజ్ వేను పరిశీలించి, అంచనాలు వేయడం జరిగింది. ఈ దెబ్బతిన్న వంతెన దారిలో జ్ఞానాపురం, నారాయణ పల్లి, పెద్ద వంగలి, చిన్న వంగలి గ్రామాల ప్రజలే కాకుండా అనేకమంది రైతులు నిత్యం తిరుగుతూ ఉంటారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలందిస్తాం

**- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి**

**ఆదోని, మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి పేర్కొన్నారు. ఆదోని పట్టణంలోని ఎంఎం కాలనీలో ప్రజల కోసం మీ పార్థసారధి కార్యక్రమంలోభాగంగా, గురువారం ఎమ్మెల్యే అధికారులతో కలిసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటింటికెళ్ళి ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు, నిరుపేదలైన ఇళ్ల పట్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వం ద్వారా ఇస్తున్న స్కీంను వచ్చేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో తాగునీరు సమస్య కూడ ఉందని, అధికారులతో సమీక్ష చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంఎం కాలనీ మెయిన్ రోడ్డులో బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యేకు కాలనీ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, టీడీపీ, జనసేన నాయకులు, సచివాలయ అధికారులు, కాలనీ ప్రజలు నాగేష్, మహాదేవ్, సూరి, తదితరులు పాల్గొన్నారు.

# సారా తయారు చేస్తే కఠిన చర్యలు : సిఐ

## – 3700 లీటర్ల బెల్లపు ఊట, 20 లీటర్ల నాటుసారా ధ్వంసం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నాటుసారా తయారు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠినచర్యలు తప్పవని ఎక్సైజ్ సిఐ కిషోర్ కుమార్ హెచ్చరించారు. గురువారం జిల్లా ఎక్సైజ్ సూపరెండెంట్ ఆదేశాల మేరకు మండలంలోని సిద్దాపురం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో నాటుసారా బట్టీలపై సిబ్బందితో కలిసి దాడులు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సారా తయారి, రవాణ, విక్రయం చట్టరీత్య నేరమని అన్నారు. ఉపాధిగా సారాను కాకుండా ఇతర పనులను ఎంచుకోవాలని అన్నారు. సారా వల్ల మీ ప్రాంతం , గ్రామంలో తాగుడుకు బానిసలై కుటుంబాలను నాశనం చేసిన వారవుతారని అన్నారు. సారా తయారు చేస్తే ఎంతటి వారైనా సహించేది లేదని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు . నాటుసారాకు సంబంధించిన సమాచారం ఉంటే ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని , సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. సిద్దాపురం గ్రామ అటవీ ప్రాంతం బవనాశి వంక, చిన్న ఒప్పి, పాతపశువుల దొడ్డి ప్రాంతంలో దాడులు


బెల్లపు ఊట డ్రమ్ములను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

నిర్వమించామన్నారు. నాటుసారా తయారికి సిద్దంగా ఉన్న 3700 లీటర్ల బెల్లపుఊట, 20 లీటర్ల నాటుసారా ధ్వంసం చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌లు జగదీష్, వీరస్వామి, బ్రహ్మయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడిఏ

**పత్తికొండటౌన్, మేజర్ న్యూస్ :** డివిజన్ కేంద్రంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ నిర్వహించినట్లు వ్యవసాయ సహాయ సంయుక్త సంచాలకులు మోహన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. రబీ సీజన్‌లో పండించే పంటలకు, పప్పు శెనగ వేరుశెనగ పత్తి, మిరప టమోటా, ఉల్లి పంటలపై పంటలు పండించే యాజమాన్య పద్దతులు వాటి నివారణ చర్యలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పంట నమోదు పారదర్శకంగా పంట వేసిన ప్రతి రైతు పొలాన్ని పంట నమోదు తప్పనిసరిగా చేయాలన్నారు. ఎవరైనా రైతులు గంజాయి పంటలు పండించినట్లయితే రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు వ్యవసాయ అధికారులకు తెలిపారు. గంజాయి పంటలు పండించినట్లయితే వారిపై ప్రభుత్వం ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ వెంకట రాముడు, డిఆర్ సి ఏడిఏ వెంకటేశ్వర్లు, కర్నూలు ఏడిఏ బలవర్ధిరాజు,ఏఓ శశిధర్‌రెడ్డి, సైంటిస్టు మౌనిక, నాగసరోజ, నంద్యాల డిఆర్‌సి విస్తరణ అధికారి రియాజ్, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తా

## – కౌన్సిల్ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తు పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, చైర్‌పర్సన్ మారూఫ్ ఆసియాలు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అభివృద్ధి పనులైన సిసి రోడ్లు, డ్రైనేజి, నీటి సరఫరా పైపు లైన్ తదితర పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు . ఈ సందర్భంగా కమీషనర్, చైర్మన్‌లు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్ల, ప్రజల సహాయ సహకారాలతో పట్టణాన్ని అభివృద్ది చేస్తానని అన్నారు. వార్డులోని ప్రతి వీధిలో సిసి రోడ్లు, డ్రైనేజి, నీటిసరఫరా పైపులైన్ , విద్యుత్ దీపాలు, తదితర వాటిని ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. పట్టణంలో ఇప్పటికే రోడ్లవెడల్పు పనులు, ప్రధాన రహదారి వెంట విద్యుత్ స్తంభాలకు విద్యుత్ దీపాల రూప్‌తో అలకరించడం జరిగిందన్నారు. ఆయావార్డుకు చెందిన కౌన్సిలర్లు వార్డులోని సమస్యలను గుర్తించి తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని అన్నారు. పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేయాలన్నదే ధ్యేయమని, అందుకు ప్రతి ఒక్కరు సహక రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమీషనర్

# ఆన్లైన్ బెట్టింగ్‌కు యువకుడు బలి

**కర్నూల్‌క్రైమ్, మెజర్‌న్యూస్ :** నగరంలో నివాసం ఉంటున్న సత్యనారాయణ సుజాతల కుమారుడు అనిల్ బాబు 31 సంవత్సరాలు ఆన్ లైన్ బెట్టింగులకు అలవాటు పడి అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన నగరంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నగరంలోని అశోక్ నగర్ లో నివాసం ఉంటున్న అనిల్ బాబు కడపలోని ఓ సినిమా టాకీస్ లో సమోసాలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు. తోటి స్నేహితుల తో కలిసి వారిద్వారా బెట్టింగులకు పాల్పడేవాడు. బెట్టింగులలో డబ్బులు పెట్టడం కోసం ఎక్కడ పడితే అక్కడ అప్పులు చేసి అప్పులు తీవ్రం కావడంతో ఈ నెల 21వ తారీఖున కర్నూల్ కి వచ్చి తల్లిదండ్రులను కొంత డబ్బు అడగ చేతనైన సహాయం చేశారు.అవి సరిపోక అక్కడ అప్పులు చేసిన వారి అప్పులు తీర్చలేకపోవడంతో అప్పుల వాళ్లు వెంటపడుతూ ఉండడంతో తట్టుకోలేక మనస్థాపానికి గురై గురువారం నగరంలోని కేసీ కెనాల్ లో పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు కెనాల్‌లో శవం కొట్టుకొస్తుందని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు మూడో పట్టణ పోలీసులు వినాయక ఘాటు వద్ద అతని శవాన్ని బయటకు తీసారు. అనంతరం శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రి కి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అతని పాయింట్ జేబులో ఉన్న ఆధార్ కార్డు లో ఉన్న సమాచారం మేరకు అతని తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించారు. తల్లిదండ్రులు తన కుమారుడు ఎలా చనిపోయాడో అన్న అనుమానాలు ఉన్నాయని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని మూడవ పట్టణ ఎస్సై మన్మధ విజయ్ తెలిపారు.అనిల్ బాబు తండ్రి సత్యనారాయణ ఓ అపార్ట్మెంట్ వద్ద వాచ్ మెన్ గా పనిచేస్తుండగా తల్లి సుజాత టైలర్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని పోలీసులు తెలిపారు.





# కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలు మండలం ఇ.తాండ్రపాడు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి శ్రీనివాసులుకు చెందిన 30గొర్రెలు బుధవారం రాత్రి కుక్కల దాడిలో మృతిచెందాయి. వీటి విలువ రూ.2లక్షలు ఉంటాయని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు కె.శ్రీనివాసులు గురువారం బాధితులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం నుంచి కూడా ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కురువ సంఘం ఉపాధ్యక్షుడు పెద్దపాడు ధనుంజయ, కురువ వెంకటరాముడు, తిరుమలేష్, మద్దిలేటి పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

# అమకతాడు మాజీ ఎంపిటిసి మృతి



**క్రిష్ణగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అమకతాడు గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యుడు యాగయ్య గారి ఈరన్న(78) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఆయన మృతికి సంతాపం తెలిపారు. క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి,అమకతాడు గ్రామానికి తరలివెళ్లి మృతుని భౌతికాయం పై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు.

# విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి

**హొళగుంద, మేజర్‌న్యూస్ః** హొళగుందకు చెందిన ఈడిగ విరూపన్న (49) అనే రైతు విద్యుత్ షాక్‌కు గురై కర్ణాటక బళ్ళారి ప్రభుత్వ ఓపిడి ఆస్పత్రిలో చికిత్స పోందుతు కొలుకోలేక మృతి చెందాడని హెడ్‌కాన్సిటేబల్ లక్ష్మీరామ్ నాయక్ గురవారం తెలిపారు. విరూపన్న అనే రైతు నిన్నటి రోజు బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో తన పోలంలో ట్రాక్టర్‌తో పోలం పనులు చేయిచుండగా విద్యుత్ వైర్ ట్రాక్టర్‌కు తగలి తెగిపోవడంతో ఆ వైర్‌ను విద్యుత్ స్తంభానికి అమర్చుతుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోవడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్ణాటక బళ్ళారి ఓపిడి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పోందుతు రైతు కొలుకోలేక రాత్రి 9.20 గంటలకు మృతిచెందినట్లు తెలిపారు. భార్య ఈడిగ లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని శవాన్ని పోస్టుమాస్టర్ నిమిత్తం చేసినట్లు హెడ్ కాన్సిటేబల్ తెలిపారు.


మృతి చెందిన రైతు విరూపన్న

# ఉపాధ్యాయుడు అక్రమ సస్పెన్షన్‌పై విచారణ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండలంలోని రేవనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న సతీష్‌కుమార్‌ను అక్రమంగా సస్పెండ్ చేయడంపై జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ ఈనెల 30వ తేదీ చేసేందుకు నోటీసులు జారీ చేసినట్లు ఉపాధ్యాయుడు సతీష్‌కుమార్ తెలిపారు. 5-11-2022న కక్షపూరితంగా, నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాల రికార్డులు మార్పిడి చేశారని ఉద్దేశపూర్వకంగా ఆరోపిస్తూ ఎస్సీకి చెందిన హిందీ ఉపాధ్యాయుడు సతీష్‌కుమార్‌ను సస్పెండ్ చేయడంతో పాటు అతని అలవెన్స్ నిలిపి వేసిన అప్పటి హెచ్‌ఎం రామచంద్రారెడ్డి తన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సుధాకర్‌రెడ్డికి నెలసరి జీతాలు చెల్లించడంపై బాధిత ఉపాధ్యాయుడు సతీష్‌కుమార్ కర్నూలు డీఈవో సామ్యూల్‌పాల్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన వెంటనే స్పందించి విచారణ అధికారులు అసిస్టెంట్ డైరెక్టర్ చౌడేశ్వరి, బెలగల్ ఎంఈవో ఆదాంబాషలు విచారణ చేయనున్నట్లు హిందీ ఉపాధ్యాయుడు సతీష్‌కుమార్ తెలిపారు. ఈ విచారణలో తనకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్వయం ఉపాధితో రాణించాలి



**కల్లూరు, మేజర్‌న్యూస్:** యువత స్వయం ఉపాధితో రాణించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. నగరంలోని ఆటోనగర్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఎలైట్ టైర్స్ ఆటో సర్వీస్‌ను గురువారం ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు మహేష్‌గౌడ్, ఆటో సర్వీస్ యాజమాన్యం పాల్గొన్నారు.

సూర్య



## బాధితులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే

**కల్లూరు, మేజర్‌న్యూస్:** బాధితులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ముందుంటుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. గురువారం తన కార్యాలయంలో బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. రామ్మోహన్‌కు రూ.4లక్షలు, కృష్ణవేణమ్మకు రూ.81.వేలు, మహబూబ్‌బాషకు రూ.3.28లక్షలు, ఎర్రం నాగన్నకు రూ.35వేలు, పుల్లన్నకు రూ.55,895లు,జహీరుద్దీన్‌కు రూ.51,309, పింజరి అమీనాకు రూ.1.75లక్షల చెక్కులను అందజేశారు.


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యేగౌరుచరితారెడ్డి

## ఘనంగా శ్రీ అశ్వర్ధ నారాయణస్వామి కళ్యాణోత్సవం


పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు 33వవార్డులో గురువారం శ్రీ అశ్వర్ధ నారాయణస్వామి కళ్యాణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 33వవార్డు కార్పొరేటర్ నరసింహులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన త్రీటౌన్ సీఐ

**కర్నూలుస్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను గురువారం నగర త్రీటౌన్ సీఐ నాగశేఖర్ అభినందించారు. అండర్-14, 17, 19 విభాగాల్లో జిల్లా క్రీడాకారులు 2వ స్థానంలో నిలవడం అభినంద నీయమన్నారు. యువకులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలన్నారు. యువత ఏదో ఒక క్రీడలో నైపుణ్యం సాధిస్తే భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి భూపతిరావు మాట్లాడుతూ కష్టపడితే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతోపాటు క్రీడల వైపు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.


క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

## రీసర్వే భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

**ఆదోని, మేజర్‌న్యూస్ :** రీసర్వేలోయ వచ్చిన భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలో కల్లుదేవకుంట గ్రామంలో రీసర్వేలో వచ్చిన భూ సమస్యలను క్షేత్రస్థాయిలో అధికారులతో సబ్ కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ సభలో రీసర్వే ద్వారా వచ్చిన భూ సమస్యలు భూమి కొలతల్లో హెచ్చు తగ్గులు, సర్వేలో తప్పులు, చెక్కు బందీపై అభ్యంతరాలు, జాయింట్ ఎల్‌పిఎంలు భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం రైతులు పండించిన పత్తి పంట పొలాలను పరిశీలించి రైతుల సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవి మండల సర్వేయర్ ఆశోక్, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


రీ సర్వే భూముల రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

## జ్యోతిరావుపూలే సేవలు ఆదర్శనీయం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** మహాత్మజ్యోతిరావుపూలే చేసిన సేవలు ఆదర్శనీయమని తెలుగుదేశం పార్టీ కర్నూలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు బీసీ సెల్ అధ్యక్షుడు సత్రం రామక్రిష్ణుడు అన్నారు. నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో గురువారం జ్యోతిరావుపూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ సమాజంలో వర్ణ కులవివక్ష, స్త్రీలకు సమానత్వం కల్పించడంలో, బాల్య వివాహాలను వ్యతిరేకించడంలో ఎంతో కృషి చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సమానత్వం కల్పించేందుకు అనునిత్యం పోరాటం జరిపారన్నారు. నేటి యువత జ్యోతిరావుపూలే అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు


నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

నాగరాజుయాదవ్, సత్రం రామక్రిష్ణుడు, తిరుపాల్ బాబు, విజయ్‌కుమార్, మహేష్‌గౌడ్, బేతం క్రిష్ణుడు, వెంకటరాముడు, రామక్రిష్ణ, సోమిశెట్టి నవీన్, థరూర్‌జేమ్స్, పేతా పాల్గొన్నారు.

## కేబుల్ వైర్ల పాపం... ప్రజలకు శాపం

- నెల కిందట తవ్విన రోడ్డు... సరిచేయని వైనం
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరం,కృష్ణానగర్ ప్రాంతంలో కేబుల్ వైర్లు మరమ్మత్తుల కోసం ఆయా కంపెనీలు రోడ్డును తవ్వాయి.కానీ పనులు పూర్తిచేసిన తరువాత గుంతలను తాత్కాలికంగా పూడ్చివేశారు. ఈ నేపథ్యంలో వాహనరాకపోకలతో రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. దీంతో ప్రజలు,



వాహనదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపిస్తున్నారు.కేబుల్ వైర్ల పాపం...ప్రజలకు శాపంగా మారిందని ఆవేదన చెందుతున్నారు.తమ పనులు పూర్తికాగానే రోడ్డును నిర్మించాల్సిన బాధ్యతను ప్రభుత్వ యంత్రాంగం విస్మరించడం తగదని చెపుతున్నారు.ఈ మధ్యకాలంలో రోడ్డుపై జరిగిన ఘటనల్లో ఒకరికొకరు తగాదాపడి కొట్టుకున్నట్లు సమాచారం.కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి,తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు, వాహనదారులు,పాదాచారులు కోరుతున్నారు.

### రైతే వ్యాపారిగా మారి

## లాభాలు పొందొచ్చు

### జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** తాను పండించిన పంటను అమ్ముకొని రైతే వ్యాపారిగా మారీ లాభాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు.గురువారం బండి ఆత్మకురు మండలంలో పర్యటించిన ఆయన స్థానికంగా నిల్వచేసిన ధాన్యం రాశులను పరిశీలించారు. వరి పంటకు మార్కెట్లో గిట్టుబాటు ధర లేదని కొందరు రైతులు తమ సమస్యను జిల్లా వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకువెళ్లగా , ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో వరి ధాన్యాన్ని మిల్లులలో బియ్యం గా మార్చి పెద్ద పెద్ద మాల్స్ కు సరఫరా చేసి అధిక లాభాలు పొందవచ్చని చెప్పారు. రైతులు ఒక వ్యవస్థగా ఏర్పడి తాము పండించిన పంటను తామే అమ్ముకుని వ్యాపారస్తులు గా మారి అధికంగా లాభాలు పొందవచ్చని సూచించారు. అనంతరం అక్కడే ఉన్న వరి పంట



పొలాలను పరిశీలించారు తుఫాను దృష్ట్యా రైతులు అప్రమత్తం గా ఉండాలని, ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తగా తీసుకోవాలని పొలాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని రైతులకు పలు సూచనలు ఇచ్చారు.అంతకంటే ముందు స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారీగా రైతులు ఏ ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగు చేశారో, ఏ రసాయనిక మందులు ఎంత మోతాదులో ఉపయోగించారో గ్రామ వ్యవసాయ సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని స్వాతి, ఎంపీఈవోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి పూలే

**బేతంచర్ల మేజర్ న్యూస్ :** సమాజంలోని మహిళలు, బాలికల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైసీపీ నాయకులు మూర్తు జావలి, చంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, అన్నారు. గురువారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, పి ఏ తిమ్మయ్య, వైస్ చైర్మన్ నాగం వెంకటేశ్వర్లు కౌన్సిలర్లు ఇబ్రహీం, కోట్ల మధు, ఖాజా,సలీం,నిరంజన్, సచివాలయం కన్వీనర్ వలి భాష, పిట్టల జాకీర్,పెద్ద కేశవ నాయుడు తదితరులు పాల్గొన్నారు .



## సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయండి

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రారంభించిన సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తికి నాలుగు వారాలు మాత్రమే సమయం ఉందని నాణ్యత ప్రమాణాలు పాటించి మండలాల వారీగా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్‌ఐసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రగతిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఈఈలు నాగరాజు, రఘురామిరెడ్డి, డీఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1026 సీసీ రోడ్ల నిర్మాణానికి గాను 255 రోడ్లు పూర్తయ్యాయని మిగిలిన 771 సీసీ రోడ్ల లక్ష్యాన్ని నాలుగు వారాలుగా విభజించుకుని వారపు లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో 240రోడ్లకు గాను 41 పూర్తయ్యాయని నిర్మాణంలో ఉన్న 199 రోడ్లను డిసెంబర్ చివరి



రోడ్ల నిర్మాణ పనుల ప్రగతిపై పంచాయతీరాజ్ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

నాటికి క్యూరింగ్‌తో సహా పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల నియోజకవర్గంలో 103రోడ్లకు గాను 27 పూర్తయ్యాయని మిగిలిన 76 రోడ్లు, పాణ్యం నియోజకవర్గంలో 71 రోడ్లకు గాను 15 పూర్తయ్యాయని మిగిలిన 56రోడ్లు, శ్రీశైలం నియోజకవర్గంలో 165రోడ్లకు గాను 57 పూర్తయ్యాయని మిగిలిన 108రోడ్లు, బనగానపల్లె నియోజకవర్గంలో 64రోడ్లకు గాను 27 పూర్తయ్యాయని మిగిలిన 37రోడ్లు, నందికొట్కూరు నియోజకవర్గంలో 236రోడ్లకు గాను 55పూర్తయ్యాయని మిగిలిన 181 రోడ్ల నిర్మాణాలను డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని ఏఈ, డీఈలను ఆదేశించారు. గతవారం 158 సీసీ రోడ్ల నిర్మాణాల లక్ష్యానికి గాను 123 పూర్తి చేశారని ఈ వారం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. పూర్తయిన రోడ్లను 21రోజులకు తక్కువ కాకుండా క్యూరింగ్ చేయాలన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కృషి


నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావుపూలే ఎంతో కృషి చేశారని నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ పరిధిలోని 29వవార్డులోని జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. వెనుకబడిన కులాల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య, డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, వైసీపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే


నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే అని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పరిగెల మురళీక్రిష్ణ అన్నారు. గురువారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావుపూలే 134వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ విద్యను ప్రోత్సహించిన ఆదర్శప్రాయుడు అన్నారు. కుల వివక్ష, అంటరానితరం, బాల్యవివాహాల నిర్మూలనకు ఎంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌బాబు, షేక్‌జిలానిబాష, దామోదరం రాధాక్రిష్ణ, బజారన్న, బతుకున్న, సుబ్రమణ్యం, సత్యరాజు, షేక్‌నవీద్, షేక్‌ఖాజాహుసేన్, ఖాద్రిపాష, సుంకన్న, ఆశీర్వాదం, కేశవరెడ్డి, అక్బర్, నడిపెన్న, ప్రమీల, ప్రతాప్‌రెడ్డి, లాజరస్ పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాతన గ్రామంలో గురువారం సిమెంట్ రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ అన్వర్‌బాష భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రాతన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను సమకూర్చేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య, వీధిలైట్లు, పారిశుధ్య సమస్య పరిష్కరించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బసవరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఆలూరులో వైకుంఠం శివ ప్రసాద్ ఆధ్వర్యంలో

## టీడీపి సభ్యత్వం నమోదు


సభ్యత్వం నమోదు చేస్తున్న వైకుంఠం ప్రసాద్, కిషోర్ లు

**ఆలూరు, మేజర్ న్యూస్...** ఆలూరు పట్టణంలో టీడీపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి బెంగుళూర్ కిషోర్ ఆధ్వర్యంలో పట్టణంలో పలు కాలనీలలో టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం కోటవీధి, గాంధి నగర్ తదితర కాలనీలలో మహిళలకు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు ఆదేశాల మేరకు నేటి నుండి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. సభ్యత్వం నమోదు చేయడం వల్ల వ్యక్తులు ప్రమాద భీమా పొందవచ్చని 2 లక్షల నుండి 5 లక్షల వరకు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో మహిళలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్‌లో నిర్మాణం వేగవంతం చేయండి

**ఉయ్యాలవాడమేజర్,న్యూస్:** మండలానికి మంజూరైన మినీ గోకులం షెడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని డ్వామా పి.డి జనార్ధన్ రావు ఆదేశించారు. మండలంలోని సర్వాయిపల్లె గ్రామంలోని మినీ గోకులం పనులను జంబులదిన్నె గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్ పంట పొలాన్ని రైతు సుధాకర్‌తో కలిసి పరిశీలించారు. మరికొంత మంది రైతులు డ్రాగన్ ఫ్రూట్ సాగుకు ముందుకు వచ్చేలా చూడాలన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎ.పి.ఒ రవిప్రకాష్, ఎ.పి.డి సాంబశివరావు, ఎంపిడిఒ ఉమామహేశ్వరరావు ఉపాధి సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయితీలో ఉపాధి పథకంలో పని చేస్తున్న కూలీల సంఖ్యను పెంచాలన్నారు. వ్యవసాయ పంట కుంటలో ప్రతి గ్రామ పంచాయితీకి రెండు చొప్పున ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తుడుములదిన్నె, రూపనగుడి చెరువుల వద్ద చేపల పెంపక కేంద్రాలను నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

# ఓంకారేశ్వర సన్నిధిలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే బుడ్డా

### ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు



**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** నల్లమల్ల అటవీ ప్రాంతంలో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ గంగా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఓంకారం క్షేత్రానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ కి ఆలయ ఈవో నాగప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఓంకారేశ్వరుడికి,అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు జిల్లా కలెక్టర్ కి ఆలయ ప్రసాదాలు ,పట్టు వస్త్రాలు కుంకుమార్చనలు అందించి ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున శర్మ ఆశీర్వచనాలు అందజేశారు. . వీరితోపాటు తహసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ వీఆర్వోలు అబ్దుల్ కలాం ,వెంకటేశ్వర్లు, ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన బుడ్డా దంపతులు



కార్తీకమాసం సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, బుడ్డా శైలజమ్మ ఓంకారం లో ఓంకారంలో పూజలు నిర్వహించారు. ఓంకారం క్షేత్రానికి విచ్చేసిన బుడ్డా దంపతులను ఆలయ కార్యనిర్వహణ అధికారీ నాగ ప్రసాద్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఓంకారేశ్వరుని కి ప్రత్యేక పూజలు నిర్వహించిన బుడ్డా దంపతులను ఆలయ అర్చకులు ప్రసాదాలు అందజేసి దీవించారు. అనంతరం కాశిరెడ్డి నాయన సత్రంలో భక్తులకు అన్నదాన కార్యక్రమంలో బుడ్డా దంపతులు పాల్గొన్నారు. వీరితోపాటు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బొల్లవరం మల్లేశ్వర రెడ్డి, సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, సీతారామపురం శ్రీనివాసరెడ్డి, ఈర్నపాడు టిడిపి నాయకులు సిద్ధం ప్రతాప్ రెడ్డి, పిట్టం రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సోముల ప్రతాపరెడ్డి, అన్నెం శంకర్ రెడ్డి, వెంగళరెడ్డి పేట శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బోధనకు వర్చువల్ క్లాస్ రూమ్ ఏర్పాటు

### – రాష్ట్రంలోనే ప్రప్రథమంగా కర్నూలులో

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోనే ప్రప్రథమంగా వర్చువల్ క్లాస్ రూం ద్వారా జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులకు బోధనా తరగతులు ప్రారంభం కానున్నాయి. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్చువల్ క్లాస్ రూం ట్రయల్ రన్‌ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం పాఠశాల, ఇందిరాగాంధీ మెమోరియల్ పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్చువల్ విధానం ద్వారా పాఠశాలల్లోని 10వతరగతి విద్యార్థులకు మెరుగైన విద్య అందించబోతున్నామన్నారు. ఆధునాతన సాంకేతిక పరికరాలతో జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఒక స్టూడియోను ఏర్పాటు చేశామన్నారు. స్టూడియో ద్వారా పాఠశాలలకు ప్రత్యక్ష ప్రసాదం చేసేటప్పుడు ఎలాంటి ఆటంకాలు లేకుండా పిల్లలకు కనిపించేలా ఇంటర్నెట్ కనెక్షన్ వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తగా అన్ని పాఠశాలల్లోనూ డిసెంబర్ 7న మెగా పేరెంట్స్ టీచర్స్ మీడింగ్ ఒక పండుగలా జరపాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ప్రగతి తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ద్వారా వీలు కలుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట డీఈవో శ్యామ్యూల్‌పాల్, ఇతర విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### – 1930 టోల్ ఫ్రీ నంబర్‌పై అవగాహన కార్యక్రమాలు


టోల్‌ఫ్రీ నంబర్‌ను గొడుగులతో ప్రదర్శిస్తున్న విద్యార్థులు

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా ఆదేశాల మేరకు సైబర్ క్రైం నేరాల నియంత్రణలో భాగంగా వరల్డ్ విజన్ ఇండియా నంద్యాల ప్రాంతీయ అభివృద్ధి సంస్థ సెలబ్రేషన్స్‌లో భాగంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్లు మారుతీశంకర్, ఇస్మాయిల్, వలర్డ్ విజన్ ప్రాజెక్టు ఆఫీసర్ తిరుపతిరావు, మదర్ సోసైటీ ఫౌండర్ రామారావు, డాక్టర్ శారదాబాయిలు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్లు మారుతీశంకర్, ఇస్మాయిల్‌లు మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ కాలంలో అన్నిరంగాలలో ప్రపంచం ముందుకెళ్తున్న సందర్భంలో కొంత మంది సైబర్ నేరగాళ్లు ప్రజలను వివిధ రకాలుగా మోసం చేస్తున్నారని అన్నారు. గుర్తు తెలియని మొబల్ నంబర్ల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయడం ద్వారా బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నగదు ఆవిరైపోతుందని అన్నారు. ప్రత్యేకమైన సందర్భాలు, పండగలను పురస్కరించుకొని ఉచితంగా గిఫ్టులు వచ్చాయంటూ సైబర్ నేరగాళ్లు ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారని అన్నారు. అలాగే మోసపూరిత లోన్ యాప్‌లు, ఉద్యోగ ప్రకటనలు నమ్మవద్దని అన్నారు. తమ వ్యక్తిగత సమాచారాన్ని సామాజిక మాధ్యమాలైన వాట్స్‌ప్, ఫేస్‌బుక్‌లలో ఉంచవద్దని అన్నారు. సైబర్ మోసానికి గురైనట్లు అయితే వెంటనే 1930 టోల్ ఫ్రీనంబర్‌ను సంప్రదించాలని కోరారు. నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 100 మంది పిల్లలతో సైబర్ క్రైం నంబరైన 1930ని వివిధ రకాల గొడుగులతో అవగాహన ప్రదర్శన నిర్వహించారు.

సూర్య

శుక్రవారం | 29 నవంబరు 2024

# ఎమ్మిగనూరు ఆర్టీసీని మోడల్ బస్టాండ్‌గా తీర్చిదిద్దుతాం

**టీడీపీ అధికారంలోకి వచ్చాక 12 కొత్త బస్సులను తీసుకొచ్చాం**

**నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు ఆర్టీసీ బస్టాండ్‌ను మోడల్‌గా బస్టాండుగా తీర్చిదిద్దుతామని,ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో ఎమ్మిగనూరు-నెల్లూరు (2), తిరుపతి (1), కర్నూలు- గూడూరు (1) 4 కొత్త బస్సులను ఎమ్మెల్యే బీవీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోకు ఒక బస్సు కాదు.. ఒక టైరు కూడా తీసుకొచ్చిన పాపాన పోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక 6 నెలలలో మూడు సార్లు 12 కొత్త ఆర్టీసీ బస్సులను తీసుకొచ్చామని తెలిపారు. త్వరలోనే ఇంకా పది బస్సులు ఏర్పాటు చేసి నియోజకవర్గంలోనే ఉన్న ప్రతి గ్రామానికి బస్సులు తిరగలా చర్యలు చేపడతానని తెలిపారు. గుంతలు పడిన రోడ్డును మరమ్మత్తు చేసి రోడ్డు వేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా బస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం త్వరలోనే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభిస్తుందని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ అభ్యున్నతికి కృషి చేస్తానమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ అమర్నాథ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ

**మహనీయుడు జ్యోతిరావు పూలే .. ఎమ్మెల్యే బీవీ :** భారతదేశంలో మొదటిసారిగా మహిళల విద్య కోసం పాటుపడిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని, ఆయన అందరికీ స్ఫూర్తి ప్రదాత అని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. గురువారం పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రీ డిప్లాయిమెంట్‌ను కమిషనర్ సూచనల మేరకు చేస్తాం- డిఎం అండ్ హెచ్‌ఓ



**కర్నూలుస్పోర్ట్స్, మేజర్ న్యూస్ :**ఏఎన్ఎంలకు సంబంధించి రీ డిప్లాయిమెంట్ ను హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సూచనల మేరకు చేస్తామని కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎల్ భాస్కర్ తెలిపారు. గురువారం ఏపీ తెలుగునాడు మెడికల్ అండ్‌హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నాగరాజు ఆధ్వర్యంలో బాధిత ఏఎన్ఎంలు డిఎం అండ్ హెచ్ ఓ భాస్కర్‌ను ఆయన కార్యాలయంలో కలిశారు. డిఎంహెచ్ఓ మాట్లాడుతూ రీ డిప్లాయిమెంట్ విషయంలో సి ఎఫ్ డబ్ల్యూ నుంచి ఆర్డర్స్ వచ్చిన వెంటనే తాము అమలు చేస్తామన్నారు.అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో జీతాలు అందని ఏఎన్ఎంల పరిస్థితిని గత కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళమని ఆయన అన్నారు. కమిషనర్ మారడంతో కొద్దిగా జాప్యం జరిగిందని తెలిపారు. త్వరతిగతిన సమస్య పరిష్కారం అవుతుందని యూనియన్ నాయకులకు హామీఇచ్చారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నాగరాజు మాట్లాడుతూ డిప్యూటీ డైరెక్టర్ గణపతి రావు హామీ ఇచ్చారని అందరికీ ఒకే రకమైన గైడ్ లైన్స్ త్వరలో ఇస్తామని తెలిపారన్నారు. ఎవరైన అధైర్యపడవద్దు తాము ఎల్ల వేళలా సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాధవరావు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, సంఘం నాయకులు చిన్న రాముడు, శ్రీధర్‌రెడ్డి, రోజ్ ప్రసన్న, అహల్య, శారద, మరియమ్మ తదితర ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# మితంగా తింటే ఆరోగ్యం.. అమితంగా తింటే అనారోగ్యం

**ఆరోగ్య భారతి స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** ఆహారాన్ని మితంగా తింటే ఆరోగ్యమని, అదే ఆహారాన్ని అమితంగా తింటే అనారోగ్యమని ఇదే మన జీవన సూత్రమని ఆరోగ్య భారతి స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి అన్నారు. ధన్వంతరి జయంతి సందర్భంగా పట్టణంలోని వెల్దుర్తి బీసి బాలికల వసతి గృహంలోని విద్యార్థినీలకు ఆహారమే....మన ఆరోగ్యం అనే అంశంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బీసి వసతిగృహ అధికారిణీ శైలజ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థినీలు కౌమార దశలో మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, శరీరానికి కావలసిన క్యాల్షియం, పొటాషియం, ప్రొటీన్స్, విటమిన్స్ సమృద్ధిగా లభించే ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. మనం తీసుకొనే ఆహారమే మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి బీజేపి మండల అధ్యక్షురాలు ఉప్పరి శాంతి, హిందీ ట్యూటర గఫూర్, సభ్యులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షురాలు కృష్ణవేణి

# విజిబుల్ పోలీసింగ్‌తోనే నేర నివారణ సాధ్యం

(మొదటి పేజి తరువాయి)


ప్రశంసపత్రం అందుకుంటున్న త్రీటౌన్ సీఐ శేషయ్య

ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో కర్నూలు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి సమీక్షించి ఆరా తీశారు.పోలీసు స్టేషన్ల వారీగా కేసుల పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. 2022, 2023, 2024 సంవత్సరాల వారీగా చాలా కాలంగా ఉన్న పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇయర్ ఎండింగ్‌లో ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతంపెంచాలన్నారు. యుఐ కేసులు తగ్గించాలన్నారు.ఎవరినైనా అరెస్టు చేసే ముందు అరెస్టుకు సంబంధించిన విషయాలను తెలియజేయలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసులలో, పెండింగ్ ట్రయల్ కేసులలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో మాట్లాడి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.లోక్ అదాలత్ లో కాంపౌండబుల్ కేసులు తగ్గించాలన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలలో బాధితులకు తగిన నష్టప రిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ – చాలన్ లు రికవరీ చేయాలన్నారు.సైబర్ చీటింగ్ కేసుల్లో బాధితులు మోసపోయిన నష్టాన్ని బ్యాంకులలో ఫ్రీజ్ చేయించిన ఆ మొత్తాన్ని కోర్టు అనుమతితో బాధితులకు అందజేయాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930కి వెంటనే ఫిర్యాదు చేసే విధంగా ప్రజలకు అవగాహన చేయాలన్నారు. వెంటనే ఫిర్యాదు చేస్తే నష్ట శాతాన్ని తగ్గించవచ్చన్నారు.విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.నేర నివారణకు కృషి చేయాలన్నారు.

**పోలీసులకు అభినందన ,ప్రశంసాపత్రాలు అందజేత :** పాపర్టీ కేసులలో , వార్షిక ఫైరింగ్ సాధన లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.


సమావేశానికి హాజరైన డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు

**సైబర్ నేరాల కరపత్రాల ఆవిష్కరణ :** నేర సమీక్ష సమావేశం అనంతరం సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.సైబర్ నేరాలకు సంబంధించిన అవగాహన కరపత్రాలను జిల్లా ఎస్పీఆవిష్కరణ చేశారు.ఆయా సబ్ డివిజన్‌లలో ప్రజలకు అవగాహన చేయాలని పోలీసు అధికారులకు తెలిపారు.ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి .హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు జె. బాబు ప్రసాద్, సోమన్న, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, ట్రైనీ డిఎస్పీ ఉషశ్రీ మరియు సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులకు హజరుకు తగ్గ వేతనం

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** సచివాలయ ఉద్యోగులలకు హరజరకు తగ్గ వేతనం అందుతుందని అందు చేత ప్రతి ఒక్క సచివాయల ఉద్యోగి తప్పని సరిగా ఉదయం, మధ్యహ్నం, సాయంత్రం బయోమెట్రిక్‌లో వేలిగుర్తు వేయాలని లేకుంటే ఆరోజు జీతం నిలిచిపోతుందని ఎంపీడీవో మణిమంజరి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని అన్నారు. ఉదయం 10 గంటలలోపు తమ కార్యాలయాలలో బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయాలని సచివాలయ ఉద్యోగులను కోరారు. బయోమెట్రిక్ లేని రోజు జీతం కట్ అవుతుందని తెలిపారు. సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించే విధంగా ఉద్యోగులు చర్యలు తీసుకోవాని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దస్తగిరి స్వామి దర్గా పున: ప్రతిష్ఠ

**గడివేముల మేజర్ న్యూస్:** గడివేముల మండలకేంద్రంలో దశాబ్దాల నాటిమహబూబ్ సుభాని (దస్తగిరి స్వామి) దర్గా పూర్తిగా శిథిలావస్థలో ఉండడంతో గ్రామస్తులు, భక్తులు, దాతల సహకారంతో విరాళాలు సేకరించి మహబూబ్ సుభాని దర్గాను గురువారం పున: ప్రతిష్టిం చారు. దస్తగిరి స్వామి దర్గా పునః ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి పాల్గొని స్వామి వారికి ఫాతేహాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక ఫాతహాలు నిర్వహించారు. వచ్చిన భక్తుల కొరకు మధ్యాహ్నం భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, దేశం నరేంద్ర రెడ్డి, బిలకల గూడూరు టిడిపి నాయకులు ఎస్.ఏరఫీక్, ఎస్ ఏఖాలీద్, మిలటరీ జమాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను కలిసిన వైపిపిఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్


ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను కలిసిన వైపిపిఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అజయ్ కుమార్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని వైపీపీఎం జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన అజయ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేభూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ వైపిపిఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా కొత్తగా వచ్చిన అజయ్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కృషి చేయాలన్నారు.

# గ్రామ సచివాలయాలను ఆకస్మీక తనిఖీ చేసిన ఈ.ఒ.ఆర్డీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని మీరాపురం, పాతపాడు, యాగంటిపల్లె గ్రామ సచివాలయాలను గురువారంనాడు బనగానపల్లె ఇ.ఒ.ఆర్డీ సతీష్ కుమార్ రెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా సచివాలయాల్లో సిబ్బంది పనితీరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తదితర వాటిని పరిశీలించారు. సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలను అందించాలని విధులపట్ల నిర్లక్ష్యం వహించవద్దని వారు తెలిపారు.

# ఇల్లూరుకొత్తపేట హైస్కూల్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని ఇల్లూరుకొత్తపేట జిల్లా పరిషత్ హైస్కూల్ నందు టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరి ఎత్తు, బరువు, హిమోగ్లోబిన్ పరీక్షలు చెస్ట్ కొలతలు నిర్వహించడంతోపాటు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు.ఎం.పి.హెచ్.ఈ.ఒ వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యూకేటర్ సరస్వతి,పాఠశాలప్రధానోపాధ్యాయులుసోమశేఖర్‌రెడ్డి,ఎ.ఎన్.ఎంరాణి,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

# వేద పండితులచే మహారుద్ర మృత్యుంజయ హోమాలు


హోమాలలో పాల్గొన్న జంటలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** మండల కేంద్రమైన వెల్దుర్తిలో సనాతన ధార్మికుడు, వెల్దుర్తి సేవా సమితి నాయకులు ప్రజలు బాగుండాలని, ప్రజలలో, యువకులలో దైవచింతన పెరగాలని అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, రైతులు బాగుండాలనే సంకల్పంతో యువకుడు ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుండి కార్తీకమాసంలో ఎంతో వ్యయప్రాయాసా లతో కూటిన మహా యజ్ఞాలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలచే ఎంతో పుణ్య కార్యక్రమాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో శుభపరిణామమనీ మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పశువుల దేవాలయం నందు గురువారం లక్ష్మీగణపతి హోమం, మహారుద్ర, మృత్యుంజయ హోమం, ధన్వంతరి హోమం, సుదర్శన హోమం, నవగ్రహ హోమం, కాల భైరవ హోమాలను అత్యంత ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ హోమాలకు దాదాపు 116 జంటలు పాల్గొని వేద పండితుల దిశా నిర్దేశంలో హోమాన్ని సక్రమంగా చేపట్టారు. అనంతరం వెల్దుర్తి మాజీ మండలాధ్యక్షుడు దశరథరామిరెడ్డి, వాల్మీకి సేవా సంఘం నేత గోపినాథ్ నాయుడు, గ్రామ పెద్దలు ప్రశాంత్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, వెల్దుర్తి పుర ప్రముఖులు, భక్తులు, వందలాది జంటలు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి



చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** మండల కేంద్ర మైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ నందు మహాత్మజ్యోతిరావు పూలే 134 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఆయన చిత్ర పటానికి పూల వేసి యూటిఎఫ్. ఎస్ ఎఫ్ఎఐ సంఘం నాయకులు నరసింహులు, మండల అధ్యక్ష కార్యదర్శులు పవన్, రంగస్వామి, రియాజ్ లు జ్యోతిరావు పూలే వి గ్రహంకు పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఆయన సంఘసంస్కర్తగా దేశానికి చేసిన సేవలను వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాలికల విద్య కోసం ఆయన ఎంతో కృషి చేశాడని వారు అన్నారు. వెనకబడిన కులాల అభివృద్ధికి ఆయన ఎంతో పాటు పడ్డారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఓంకార్, శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రిష్ణగిరికి 49 గోకులం షెడ్లు మంజూరు

**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** క్రిష్ణగిరి మండలానికి 49 గోకులం షెడ్లు మంజూరైయ్యాయని క్రిష్ణగిరి పశు వైద్యులు నవీన్ తెలిపారు. వీటి నిర్మాణానికి 90 శాతం నిధులు సబ్సిడీ కాగా 10 శాతం నిధులు రైతులే భరించాలని తెలిపారు. 6 పశువుల సామర్థ్యంతో రూ. 2.30 లక్షలు కాగా రైతుల వాటా రూ. 23 వేలు అలాగే 4 పశువుల సామర్థ్యంతో రూ. 1.85 లక్షలు కాగా రైతుల వాటాగా రూ. 18,500లు మరియు 2 పశువుల సామర్థ్యంతో షెడ్ నిర్మాణానికి రూ. 1.15 లక్షలు కాగా రైతుల వాటాగా రూ. 11,500లు మాత్రమే రైతులు వ్యయం చేసుకోవాల్సింది ఉంటుందని ఆయన పెర్కొన్నారు. ఈ నెల ఆఖరు లోగా రైతన్నలు షెడ్ నిర్మాణం ప్రారంబించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# దుర్గా భోగేశ్వరంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



స్వామివారికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి

**గడివేముల మేజర్ న్యూస్:** గడివేముల మండలంలోని గడిగ రేవుల గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ భోగేశ్వర ఆలయంలో గురువారం దుర్గాభోగేశ్వర స్వామి వారిని కార్తీక మాసం సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి వివిఎల్ ఎన్ రామానుజన్, వేద పండితులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె శ్రీ స్వామివారికి అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శ్యాం సుందర్ శర్మ, ఆలయాధికారి ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డిని సత్కరించి ఆలయ జ్ఞాపికను అందజేశారు. అలాగే మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డిలకు పూలమాలలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, పెసరవాయి టిడిపి నాయకురాలు వడ్డు లక్ష్మీదేవి, బొల్లవరం సుభద్రమ్మ, కరిమద్దెల ఈశ్వర్‌రెడ్డి, గడిగరేవులశ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు.

# వైకాపాను వీడి టిడిపిలో చేరిక



టిడిపిలో చేరిన దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఉయ్యాలవాడ మండలం గోవింద పల్లె గ్రామానికి చెందిన వైకాపా సర్పంచ్ సి. ఉమాదేవి భర్త సి.చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైకాపాను వీడి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, టిడిపి నాయ కుడు భార్గవ్‌రామ్ ఆధ్వర్యంలో 25 కుటుంబాలతో తెలుగుదేశం పార్టీలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసే అభివృద్ధి పనులను మరియు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డకు చేసే సేవలను చూసి వైకాపాను వీడి టిడిపి పార్టీలోకి రావడం జరిగిందని గోవింద పల్లె గ్రామం నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు చేసే అభివృద్ధి పనులు చూసి ఆళ్లగడ్డ అభివృద్ధికి మేము చేసే కృషిని చూసి వైకాపాను విడి టిడిపిలో వచ్చిన ప్రతి ఒకరికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ధన్యవాదాలు తెలిపారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఉర్దూ, ఆంగ్లమాద్యంతో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని ఇమామ్‌ల సంఘం అధ్యక్షుడు అంజద్‌బాషా సిద్ధికి, రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌కు వినతిపత్రం అందజేశారు. నంద్యాల పట్టణంలో పేద ముస్లిం విద్యార్థులకు వచ్చే విద్యాసంవత్సరంలోపు రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి అంశాన్ని తీసుకెళ్లి త్వరిత గతిన రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 157 మందికి ఉచిత వైద్య సేవలు



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని పట్టణంలో ఆదోని రోటరీ క్లబ్ తుంగభద్ర జోన్ -5 ఆధ్వర్యంలో విజయవంతంగా ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ సైఫుల్లా తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా.. డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ బాలాజీ, డాక్టర్ అవినాష్, డాక్టర్ రాఘవేంద్ర, గోవిందరాజులు, శాలి జమీల్, కౌశిక్ గుప్తా సోమిశెట్టి, సైఫుల్లాలు పాల్గొని ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, మిగతా కార్మికులకు గురువారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరంవారిఆరోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్యులు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి, సైఫుల్లాలు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో దాదాపు 157 మంది ఆర్టీసీ కార్మికులకు గుండె పరీక్షలు, ఈసీజీ, హిమోగ్లోబిన్, క్రియాటిన్, కొలెస్ట్రాల్, యూరిక్ యాసిడ్,కంటి, దంతపరీక్షలు, థైరాయిడ్, షుగర్‌తదితర పరీక్షలను నిర్వహించామని పేర్కొన్నారు. సామాజిక సేవ చేయుటలో ఆదోని రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ ముందు వరుసలో నిలుస్తుందని స్పష్టం చేశారు. ఉచితంగా వైద్య సేవలు అందించిన ఆదోని రోటరీ క్లబ్ వారికి ఈ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుమునుపు ఈ వైద్య శిబిరానికి ఆదోని ఆర్టీసీ డిపో ఇంచార్జ్ మేనేజర్ అమర్నాథ్, అసిస్టెంట్ ఇంజనీర్ వేణుగోపాల్, కార్మిక సంఘం నాయకులు హరిబాబులు హాజరయ్యి భాగస్వాములు అయ్యారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు ప్రశాంత్ గాంధీ, సునీల్ రెడ్డి, జీవన్ సింగ్, భరత్ షా, రాజేష్ జైన్, ఇతేష్, వికాస్ జైన్, హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలోకి పార్లపల్లి వైసీపీ నాయకులు

పార్టీ కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే బీవీ



టీడీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరులో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఎమ్మిగనూరు మండలం పార్లపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, అయన సోదరుడు గ్రామ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డిలతో పాటు వారి అనుచరులు దాదాపు 500 మందికిపైగా ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, సంక్షేమ కార్యక్రమాలను చూసి పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చేతులు ఎత్తేసిందన్నారు. దీంతో ప్రజలు వైసిపికి 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు పోతుందన్నారు. గ్రామాల అభివృద్ధి, సాగునీరు తాగునీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. పార్టీలో చేరిన వారు అందరూ కలిసిమెలిసి పార్టీలో పని చేయాలని సూచించారు. పార్లపల్లి, గువ్వల దొడ్డి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వం జెండా ఎగురవేయాలని, ఇందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే బీవీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 30 వ తేదీ నుండి రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ -14 టేబుల్ టెన్నిస్ క్రీడలు



నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఈ నెల30వ తేదినుండి వచ్చే నెల డిసెంబర్ 01 తేది వరకు పద్మావతి నగర్ లోని స్థానిక డి.ఎస్.ఏ ఇండోర్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 బాల,బాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడలు నిర్వహించనున్నట్లు నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడలు నంద్యాల ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వాహక కమిటీలు ఏర్పాటు చేసి నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనాథ్ మాట్లాడుతూ 13 జిల్లాల నుండి దాదాపు 260 మంది క్రీడాకారులు కోచ్‌లుమరియు మేనేజర్లు50మంది వ్యాయామ ఉపాధ్యాయులు టెక్నికల్ సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు చక్కటి భోజన వసతి ఏర్పాటు చేస్తున్నామని, అలాగే వచ్చిన క్రీడాకారులకు బాలికలకు నంద్యాల ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల ,బాలురకు నంద్యాల మైనారిటీ సంక్షేమ హాస్టల్ లో వసతి సౌకర్యము ఏర్పాటు చేస్తు న్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.పీ.రెడ్డి, నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాజు, ట్రెజరర్ భుజంగరావు, ఫిజికల్ డైరెక్టర్లు విశ్వనాథ్ ,భరత్ రెడ్డి,నాగరాజు,రాజేష్,సురేష్, క్రిష్ణయ్య ,ఓబు లేసు, సోలమన్ ,మహబూబ్ బాషా, చంద్రావతమ్మ, కవిత, రాణెమ్మ, శివమ్మ,భారతి, తదితరులు పాల్గొన్నారు.

# సమన్యాయ సత్యశోధకుడు బాబు జ్యోతిరావ్ పూలే

**-సర్పంచ్ పాండు రంగన్న**

**-మండలంలో ఘనంగా బాబు జ్యోతిరావ్ పూలేకు నివాళులు**

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండలంలో సి. బెలగల్ గ్రామ సర్పంచ్ పాండు రంగన్న ఆధ్వర్యములో గురువారం బాపూ జ్యోతీరావ్ పులే 134వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. మండల కేంద్రము నందు జిల్లా ఉన్నతపాఠశాల ప్రాంగణంలో వున్న బాపు జ్యోతిరావ్ పులే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండు రంగన్న మాట్లాడుతూ సమన్యాయ సత్యశోధకుడు బాపు జ్యోతి రావ్ పులే భారతదేశంలో శుద్రాతి శుద్రులు దళిత బహుజన ఆదివాసీ గిరిజన, ముస్లిం మైనార్టీలు బ్రాహ్మణీయ కుల వ్యవస్థలో బానిసలుగా వున్నారని చెప్పిన మొట్ట మొదట వ్యక్తి పూలే అన్నారు. బ్రాహ్మణీయ కుల వ్యవస్థలోనీ బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడడమొక్కటే మన ముందున్న ప్రథమ కర్తవ్యం అని పులే ప్రకటించరని తెలిపారు. బడుగుల బానిసలుగా వుండడానికి బ్రాహ్మణీయ దోపిడీ, అణచివేత,విలువలను అర్ధంచేసుకోకపోవడం అందుకు చదువు లేకపోవడమే మూలమని పులే గ్రహించాడన్నారు. 1834-38 కాలంలో పులే మరాఠీ పాఠశాలలో చేరి విద్యాబాస్యం ప్రారంభించిన అనంతరం బ్రాహ్మణులకు సేవలు చేయలేని వారికి విద్య నేర్చుకోకూడదని బ్రాహ్మణులు ఆయన తండ్రి గోవిందరావ్ ను బెదిరించి పులే చదువు మన్పించారు. అనంతరం ముస్లిం, క్రిస్టియన్ వారి సయహాయంతో క్రిస్టియన్ మిషనరీ పాఠశాలలో ఇంగ్లీష్ విద్యాభ్యాసం ప్రారంభించి బ్రహ్మణులకన్న పులే ప్రతిభవంతుడయాడన్నారు. కుల వివక్షత వ్యతిరేకతే కాదు సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతంగా పక్షంగా పోరాడినా మహనీయుడు బాపు జ్యోతిరావ్ పులే అని కొనియాడారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇబ్రహీం, గోవిందరెడ్డి, టీజి.వెంకటేష్,మద్దిలేటి పాల్గొన్నారు.



- పక్కాగా ఓటర్లు జాబితా సిద్ధం చేస్తున్న అధికారులు
- 5న నోటిఫికేషన్ , 8 న ఎన్నికలు

# సాగునీటి సంఘాలకు ఎన్నికల కళ


చెరువు


కెసి కెనాల్



**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ : -** మండలంలోని సాగునీటి సంఘాలకు ఎన్నికల కళ సంతరించింది. గత ప్రభుత్వంలో సాగునీటి సంఘాలను రద్దు చేయడంతో అభివృద్ధికి దూరమైన ప్రస్తుత ప్రభుత్వం సాగునీటి ఎన్నికలు షెడ్యూల్ ప్రకటించడంతో రైతులలో హర్షాతిరేకాలు కనబడుతున్నాయి.సాగునీటి సంఘాలకు గతంలో ప్రభుత్వాలు నిధులు సమకూర్చి వాటి అభివృద్ధికి అండగా నిలిచేవి.పొలం సాగులో ఉండి, సర్వే నంబర్, పాస్‌పుస్తకం ఉంటే ఆ రైతును ఓటరుగా పరిగణించి సాగునీటి ఎన్నికలలో ఓటరుగా అధికారులు నమోదు చేస్తున్నారు. సాగునీటి సంఘాలకు ఎన్నికల ద్వారా చిన్న చెరువుల ,పెద్ద చెరువులు, కేసీ కెనాల్ ,తెలుగు గంగ ఆయకట్టులు అభివృద్ధి పనులు చేసుకుని రైతులకు అండగా నిలిచేది. గత ప్రభుత్వం వ్యవస్థను పక్కన పెట్టేయడంతో చెరువులు అభివృద్ధికి నోచుకోకుండా అలానే ఉన్నాయి. వెలుగోడు తెలుగు గంగ ప్రాజెక్టు ఆయకట్టు కింద ఉన్న మూడవ బ్లాకు 4191 ఎకరాలు, నాలుగవ బ్లాకు 1570 ఎకరాలు, ఐదవ బ్లాక్ 19 74 ఎకరాలు, నంద్యాల టిజిపి ఆయకట్టు ఆరవ బ్లాక్ 4087 ఎకరాలు,ఏడవ బ్లాక్ 2249 ఎకరాలు,ఎనిమిదవ బ్లాక్ 2772 ఎకరాలు,తొమ్మిదవ బ్లాక్ 349 ఎకరాల విస్తీర్ణం కలదు. మైనర్ ఇరిగేషన్ ఆధ్వర్యంలో 12 చెరువులకు సంబంధించిన ఆయకట్టు 3747 ఎకరాలు.ఇందులో నారాయణపురం కొత్తచెరువు 194 ఎకరాలు,ప్రేమ చెరువు కదమలకాల్వ 232 ఎకరాలు, రామాపురం ఆముదాల చెరువు 268 ఎకరాలు , బండి ఆత్మకూరు చిన్న చెరువు 256 ఎకరాలు, నెమలకుంట చెరువు 223 ఎకరాలు, లింగాపురం పోత చెరువు 332 ఎకరాలు, లింగాపురం కొత్తచెరువు 293 ఎకరాలు, సంత జూటూరు చందనవు చెరువు 485 ఎకరాలు, పెద్ద దేవళపురం ఎర్ర చెరువు 358 ఎకరాలు, నారాయణపురం తుమ్మలచెరువు 533ఎకరాలు, బ్రాహ్మణ చెరువు 382 ఎకరాలు ఉన్నాయి.కె సి సి కింద 9138 ఎకరాల ఆయకట్టు విస్తీర్ణం ఉంది. ఈ సాగునీటి సంఘాలకు వచ్చేనెల 5వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ వెలబడుతుంది. ఎనిమిదో తేదీన ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటికే అధికార యంత్రాంగం కసరతులు చేస్తున్నారు. మండలంలో ఉన్న ఆయకట్టు రైతుల ఓటర్ జాబితాను సిద్ధం చేశారు. ఇప్పటికే సాగునీటి సంఘాల ఎన్నికలలో టిడిపి పార్టీ నాయకులు సన్నద్ధమై అభివృద్ధి చేసుకోవాలని కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.

## లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టండి

### - జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్ సాయిప్రసాద్


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్టంగా సజావుగా విధంగా చర్యలు చేపట్టాలని జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్ జి.సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ కార్యాలయం నుంచి సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై డివిజన్ స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించాలని, సజావుగా ఎ న్నికలను నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి డిసెంబర్ 5న నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా పడక్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జేసీ బి.నవ్య, డీఆర్ఓ వెంకటనారాయణమ్మ, జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, డీఈలు పాల్గొన్నారు.

## తిరుమల తరహాలో శ్రీశైల మహాక్షేత్ర అభివృద్ధి

### - మాస్టర్‌ప్లాన్‌కు నివేదికలు తయారు చేయండి

### - కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** తిరుమల క్షేత్ర తరహాలోనే శ్రీశైల మహాక్షేత్రాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు సమగ్ర వివరాలతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో శ్రీశైల మహాక్షేత్ర అభివృద్ధిపై జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి రాముునాయక్, శ్రీశైలం దేవస్థానం ఈఓ చంద్రశేఖర్ ఆజాద్, ఆత్మకూరు డిఎఫ్ఓ సాయిబాబా,ఆర్డీవో నాగజ్యోతి, సర్వే ల్యాండ్ ఏడీ జయరాజు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటరంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్న నేపథ్యంలో శ్రీశైలం మహాక్షేత్రాన్ని తిరుమల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించి నివేదికలు పంపాలని గత సోమవారం ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన దేవాదాయ, పర్యాటక, ఆర్అండ్‌బి మంత్రుల కమిటీ సమావేశంలో నిర్దేశించారన్నారు. ఈమేరకు జిల్లాలో శ్రీశైల మహాక్షేత్ర అభివృద్ధికి సంబంధించి సమగ్ర కార్యాచరణ ప్రణాళికకు అవసరమయ్యే నివేదికలను శుక్రవారం సాయంత్రంలోగా అందజేయాలన్నారు. రాబోయే రెండేళ్ళల్లో శ్రీశైల క్షేత్రాన్ని తిరుమల క్షేత్ర తరహాలో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అధికారులు సానుకూల దృక్పథంతో నివేదికలు తయారు చేసి ఇస్తే మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. గతంలో దేవాదాయ, అటవీ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన సర్వే నివేదికలను కూడా పొందుపరచాలని సర్వే అండ్ ల్యాండ్స్ ఏడి ఆదేశించారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన అటవీ విస్తీర్ణం, అటవీ సరిహద్దుల సర్వే, గెజిట్ నోటిఫికేషన్, నందికొట్కూరు రిజర్వు ఫారెస్ట్, వన్య ప్రాణుల నిషేధిత భూములు వివరాలతో నివేదికలు అందజేయాలని డిఎఫ్ఓను కలెక్టర్ ఆదేశించారు. శ్రీశైల దేవస్థానం ఆధీనంలో ఉన్న భూములు, అటవీ సరిహద్దుల నుంచరి రక్షణ గోడలు, తిరుమల తరహాలో శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి సంబంధించిన నివేదికలను అందజేయాలన్నారు. సున్నిపెంట నుంచి శ్రీశైలం వరకు 2.5కి.మీ ఐకానిక్ బ్రిడ్జి ఏర్పాటు ప్రతిపాదనలు, రహదారి విస్తరణ పనులు మాస్టర్ ప్లాన్ నివేదికలో పొందుపరుస్తామని కలెక్టర్ తెలిపారు.


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్


మహానంది క్షేత్రంలో ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

## మహానంది క్షేత్రంలో ఎమ్మెల్యే పూజలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో శ్రీశైలం నియోజకవర్గ శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. గురువారం క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో ఈవో శ్రీనివాసరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరి సమేత మహానందీశ్వర స్వామివార్లకు అభిషేకార్చన పూజలు నిర్వహించారు. వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మలు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేయగా అధికారులు శేషవస్త్రంతో జ్ఞాపికతో సత్కరించారు. వీరి వెంట బన్నూరు రామలింగారెడ్డి, తెలుగుదేశం మండల అధ్యక్షుడు మధు, నరాల చంద్రమౌళీశ్వరరెడ్డి, గంగశెట్టి మల్లికార్జునరావు, రాజ, సుదర్శన్‌రెడ్డి, ఆలయ పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### కామేశ్వరి అమ్మవారికి

## బంగారు పూత కిరీటం బహూకరణ

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారికి బంగారు పూతతో తయారు చేసిన కిరీటాన్ని బహూకరించారు.


బంగారు పూత కిరీటాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే, దాతలు


బంగారు పూత కిరీటం

గురువారం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన భరత్‌కుమార్‌రెడ్డి, అనిత దంపతులు రూ. 2.25 లక్షలతో తయారు చేయించిన కిరీటాన్ని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యుడు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డికి అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు. వేదపండితులు కిరీటానికి సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు.